TRUTH | TRUST | IMPACT

INB TIMES

VOICE OF THE PEOPLE

ప్రచురణ : తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : జి రాజేష్ | సంపుటి : 03 | సంచిక : 180 | పేజీలు : 06 | శనివారం 26 - 09 - 2026 | వెల : 4/-

విఘ్నేశ్వరా వెల్లి రావయ్యా

గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ గణనాథుడు

- 11 రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న ఖైరతాబాద్ గణనాథుడు గంగమ్మ ఒడికే చేరుకున్నాడు
- వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది
- ఈ మహాగణపతిని కడసారి దర్శించుకునేందుకు భక్తులు అశేషంగా తరలివచ్చారు



హైదరాబాద్ :

అశేష భక్త జనాని జయజయధ్వానాల మధ్య ఖైరతాబాద్ వినాయకుని నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. 11 రోజుల పాటు భక్తులతో ధూపదీప నైవేద్యాలందుకున్న ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరుకున్నాడు. ఈ క్రతువును చూసేందుకు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో హైదరాబాద్ నగరం జనసంద్రంగా మారింది.తొలుత బాహుబలి క్రేన్‌లో సాంకేతిక లోపంతో బడా గణేశ్ టస్కర్‌పైకి ఆలస్యంగా చేరాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభం కావాల్సిన శోభాయాత్ర, క్రేన్‌లో సమస్య కారణంగా 3 గంటల ఆలస్యంగా 9 గంటలకు ప్రారంభమైంది. జై బోలో గణేశ్ మహారాజ్ కీ జై అంటూ భక్తుల జయజయధ్వానాలు మార్మోగాయి. అశేష భక్తజనావళి నినాదాల మధ్య ఆ గణనాథుడు గంగమ్మ ఒడిని చేరాడు.బడా గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం కమ్మల మండుగా సాగింది. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర ట్యాంక్‌బండ్ క్రేన్ 4 వద్దకు చేరుకుంది. భక్తులు గణనాథుడిపైకి పుష్పాలు చల్లుతూ, డోలు బాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆ గణనాథుని కడసారి చూసేందుకు జనం తండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా జై బోలో గణేశ్ మహారాజ్ కీ అంటూ నీరాజనాలు పలికారు. సెన్నేమన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు - మిగతా 2 లో

ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర

- మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు
- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్

హైదరాబాద్ :

అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు - మిగతా 2 లో

హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం

- నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ గచ్చిబౌలిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు
- ఆయన జయంతి సందర్భంగా విగ్రహం ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ పాత్ర చిరస్మరణీయమని కొనియాడిన ప్రభుత్వం

హైదరాబాద్ :

మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి ఫ్లైఓవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి - మిగతా 2 లో

రూ.39 లక్షలకు బాలాపూర్ లడ్డూ

- ఈసారి అదృష్టం ఎవరిని వరించిందంటే..!
- ముగిసిన బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం, దక్కించుకున్న సామ ప్రవీణ్ రెడ్డి
- ఈసారి వేలంలో 9 మంది, పోటీపోటీగా పెరిగిన బిడ్లు
- లడ్డూను దక్కించుకుంటే అష్టైశ్వర్యాలు కలుగుతాయనే నమ్మకం

హైదరాబాద్ :

హైదరాబాద్ వినాయక ఉత్సవాల్లో ఎంతో ప్రత్యేకమైన బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట ముగిసింది. ఈసారి లడ్డుకు భారీ ధర పలికింది. సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రవీణ్ రెడ్డి రూ.39 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. దీంతో బాలాపూర్ లడ్డూ వేలంలో కొత్త రికార్డు నమోదైంది.ప్రతి ఏడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలంపై భక్తుల్లో భారీ ఆసక్తి ఉంటుంది. ఈసారి కూడా లడ్డును దక్కించుకునేందుకు 9 మంది భక్తులు వేలంలో పాల్గొన్నారు. ఒకరిని మించి మరొకరు - మిగతా 2 లో

బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వడం లేదు

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్ కార్యక్రమంలో ప్రసంగించిన అమిత్ షా
- బీజేపీ ప్రభుత్వ హయాంలో యూపీలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాఖ్య
- బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్న షా

ధీర్ :

బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు నిద్ర పట్టనివ్వటం లేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. అహ్మదాబాద్‌లో సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణుల ధాటికి భారత్ ముందు పాకిస్థాన్ మొకరిల్లాల్సి వచ్చిందన్నారు. శుక్రవారం, అంతర్జాతీయ ట్రేడ్ షో నాల్గో ఎడిషన్‌ను కేంద్ర - మిగతా 2 లో

తన నివాసంలో పోలీసులను సత్కరించిన ఏపీ హోంమంత్రి అనిత

- అనకాపల్లి జిల్లా పోలీసులను సత్కరించిన హోంమంత్రి అనిత
- రాష్ట్రస్థాయి క్రీడల్లో 6 స్వర్ణాలు గెలిచిన మహిళా కానిస్టేబుల్‌కు అభినందన
- ట్రాక్టాలజీతో దొంగలను పట్టుకుంటున్న కానిస్టేబుల్‌కు ప్రశంసలు
- అవయవదానం చేసిన దీఎస్పీని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి
- తన నివాసానికి ఆహ్వానించి, వారితో కలిసి భోజనం చేసిన అనిత

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత, విధి నిర్వహణలోనూ, క్రీడల్లోనూ, సామాజిక సేవలోనూ - మిగతా 2 లో

అంబటి రాంబాబుకు మరోసారి ఈడీ నోటీసులు

- మద్యం రవాణా కుంభకోణం కేసు
- ఇటీవలే అంబటికి నోటీసులు జారీ చేసిన ఈడీ
- మరో తేదీ కేటాయించాలని కోరడంతో కొత్త తేదీ ఇచ్చిన ఈడీ

అమరావతి :

ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. తొలుత కేటాయించిన - మిగతా 2 లో

సమ్మె రోజుల్లో ఏ బ్యాంకు ఏటీఎం వాడినా చార్జీలుండవ్!

2 లో..

- సమ్మె వేళ కస్టమర్లకు ఎస్‌బీఐ ఊరట..
- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
- సమ్మె రోజుల్లో ఏటీఎం లావాదేవీలపై చార్జీలను రద్దు చేసిన ఎస్‌బీఐ
- ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా కస్టమర్లు ఉచితంగా సేవలు పొందవచ్చని ప్రకటన
- డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని, వాటిని వాడుకోవాలని సూచన

వరదనీటిలో కొట్టుకుపోయిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ

కాపాడిన ఎన్డీఆర్ఎఫ్

- వాయుగుండం కారణంగా ఉత్తరాంధ్రలో కుండపోత వర్షాలు
- వరద పరిస్థితిని సమీక్షించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ
- వరదలో చిక్కుకున్న గర్భిణీని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్

అమరావతి :

ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీగుండం దాటికి ఎడతెరిపి లేని కుండపోత వర్షాలు కురుస్తుండటంతో ఆక్సిక వరదలు ఉప్పొంగాయి. ఈ క్రమంలో శ్రీకాకుళం జిల్లాలో వరద పరిస్థితులను సమీక్షించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు ఉపించారు.ప్రమాదానికి గురయ్యారు.వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్, ఎస్పీలు వరద నీటిలో కొట్టుకుపోయారు. ఈ అకస్మిక పరిణామంతో అక్కడున్న వారంతా తీవ్ర తీవ్ర భయాందోళనకు గురికాగా, వెంటనే - మిగతా 2 లో

క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవాలి

- ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ టొరెంట్ గ్రూప్‌కు పిలుపు
- అహ్మదాబాద్‌లో టొరెంట్, వెల్ స్పన్, ఆస్ట్రల్ సంస్థలపారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు
- వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు
- విశాఖలో డ్రైవ్ తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు
- కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలని విజ్ఞప్తి
- లోకేశ్ ప్రతిపాదనలపై పలికేసిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు

అమరావతి :

ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మొబైల్ తదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేశ్ ప్రతిపాదనలపై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఫార్మా పవర్ రంగాల్లో ఆగ్రగామిగా ఉన్న టొరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టొరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ.. పొరు, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఏపీ అనువైనదని తెలిపారు. పంప్డ్-స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ.. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన - మిగతా 2 లో